పెద్దకథ

# విడిచిన బాణం

వరదరాజింకా యింటికి తిరిగి రాలేదు.

మేతకెళ్ళిన పశువులు తిరిగొచ్చాయి.

వేటకెళ్ళిన పక్షులు తిరిగొచ్చాయి.

వరదరాజు మాత్రం ఇంకా తిరిగి రాలేదు.

బాగా చీకటి పడింది. వెలుగింకిపోయింది. ఎదరేముందో తెలీడం లేదు.

రోజూ చీకటి పడితేనేగాని వరదరాజింటికి రాడు. అది అతని కలవాటు. చీకటి పడిన తరవాత అతనింటికి మామూలుగా రాడు. కొంచెం దోరగా వస్తాడు. అతని అలవాటు సంగతి మార్తమ్మకు తెలుసు.

## వై. రాంబాబు & శాయి

ఒంటరి దేవతలా గడపలో కూర్చుంది మార్తమ్మ.

అరుగుమీదనుంచి కిరోసిన్ బుడ్డి గుమ్మం ముందు ఎర్రగా రక్తంలా కాంతిని చిమ్ముతోంది.

ఏకాంతపు కీకారణ్యంలో ఒంటరి దేవత మనస్సు చిక్కుకుంది. ఆలోచనలు అల్లిబిల్లిగా తీగల్లా అల్లుకుంటున్నాయి.

ఊరేం పెద్దది కాదు. అంతా కలిసి అరవై కొంపలు. మట్టి రోడ్డు. పక్క ఊరినించి పట్టణానికి వెళ్ళే జనం కాలినడకనా, సైకిళ్ళమీదా వెడుతూంటారు.

చప్పుడైతే మార్తమ్మ తలెత్తి చూసింది.

రోజూ కంటె బాగా మునిగిపోయి వచ్చాడేమో, వరదరాజు గుడిసె ముందు బోర్లాపడ్డాడు.

మార్తమ్మ ముందు కురికింది. అతన్ని పొదివి పట్టుకుంది. ఎక్కడేనా దెబ్బ తగిలిందేమోనని ఒళ్ళంతా తడిమి చూసింది.

"మావా! లెగు!" అంది పైకి లేవదీస్తూ.

"ఎవరు?" అనడిగాడు.

మార్తమ్మ సమాధానం చెప్పలేదు.

"సెయ్యొదులు-" అన్నాడు వరదరాజు గింజుకుని.

మాట ముద్దగా వుంది.

అతన్ని మెల్లగా గుడిసెలోకి తీసుకొచ్చింది. నులక మంచం మీద కూర్చోబెట్టింది.

"మావా! రావల యిగురొండేను - కూడెట్టనా?" అనడిగింది మెల్లగా - అనునయంగా.

వరదరాజామెను తిడుతూ, జడ పట్టుకున్నాడు.

ఆమె విదిలించుకుని "కూడు తినుముందు - ఆ తరవాత నీ యిట్టం " అంటూ కంచం కడగడానికి బయటికి వెళ్ళింది.

వరదరాజు ఇంకా బూతులు తిడుతూనే వున్నాడు. అన్నం కంచంలో పెట్టి, వండిన కూరంతా దిగబోసి, అతని ముందు పెట్టింది.

ఒక్కొక్క చేపా ముళ్ళు లేకుండా ఒలిచి పెడుతూ, అతను తినే పద్ధతికి నవ్వుకుంది.

కొందరాడవాళ్ళు తమ భర్తలు సంతృప్తిగా తింటే చాలునని తాపత్రయ పడతారు. కాని ఆ దుర్మార్గపు భర్తలు మాత్రం ఆడవాళ్ళ మీద పిసరంత జాలి కూడా చూపరు.

కడుపు నిండగానే అతనికి మరీ కైపెక్కింది.

"నా సెయ్యి కడగవే" అని ఒక గావుకేక పెట్టాడు.

ఆమె నవ్వుకుంటూ అతని చేయ్యీ, మూతీ కడిగి, జాగ్రత్తగా లేవదీసి మంచం మీద పడుకోబెట్టింది.

* * *

చీకటి నల్లగా వుంది.

అడివి భయంకరంగా వుంది.

నిశ్శబ్దం అడివంతా అలముకుంది.

ఏమీ కనిపించడం లేదు.

అతనొక్కడే నడుస్తున్నాడు- భారంగా- ఎక్కడికో దూరంగా. దయ్యాల కథలు జ్ఞాపకం వస్తున్నాయి.

రాక్షసుల భయంకరమైన ముఖాలు ఎర్రగా, వికారంగా, పెద్ద పెద్ద కోరలతో కనిపిస్తున్నాయి.

అలా ఎందుకు నడుస్తున్నాడో అతనికే తెలీదు. ఎక్కడికి బయలుదేరాడో అసలే తెలీదు.

అకస్మాత్తుగా ఒక పెద్ద కేక వినిపించింది. నేలా, ఆకాశం దద్దరిల్లిపోయాయి. నేల పగిలిందేమో! అగ్ని పర్వతం ఒక్కసారిగా బద్దలైందేమో!

భయంకర్గంగా పిడుగు పడిందేమో!

అతనికి మెలకువ వచ్చింది. కళ్ళు విప్పి చూశాడు. చుట్టూ ఇంకా చీకటిగా వుంది.

భయంకరమైన అడవి - చుట్టూ నిశ్శబ్దం - ఒంటరిగా ప్రయాణం - పెద్ద కేక - అంతా అతనికి జ్ఞాపకం వస్తోంది.

అతనికి ఒళ్ళు జలదరించింది. వణుకు ప్రారంభమైంది.

అదంతా కలేనన్నమాట!

ఎంత భయంకరమైన కల?

నులక మంచంమీద తడిమి చూసుకున్నాడు. మార్తమ్మ కనిపించలేదు.

లేచి కూచున్నాడు.

ఎదురుగా మార్తమ్మ బోర్లాపడి ఉంది. అతనికేవిటో అర్థం కాలేదు. మళ్ళీ కళ్ళు తెరిచి చూశాడు.

బోర్లాపడి వుంది.

ఆమె వీపులో కత్తి - కిరోసిన్ బుడ్డి కాంతిలో ఎర్రగా వుంది.

చుట్టూ గడ్డకట్టిన రక్తం.

మార్తమ్మ కదలడం లేదు.

వరదరాజు గజ గజ వణుకుతున్నాడు. కొంచెం కొంచెం అర్థమౌతోంది.

"మార్తా!" అని ఒక పెద్ద గావుకేక పెట్టాడు. ఆమెమీద పడి బావురుమన్నాడు.

మార్తమ్మ చచ్చిపోయిందని అతనికి అర్థమైంది.

### అబద్ధాలు కాని అంకెలు

సోవియెట్ రష్యాలో ప్రపంచంలోనే పొడవైన విద్యుదీకరించిన రైలు మార్గాలు వున్నాయి. మొత్తం వీటి పొడవు 50 వేల కిలోమీటర్లు.

* * * * * *

సోవియెట్ రష్యాలో గడిచిన పంచవర్ష ప్రణాళికా కాలంలో 'పర్ ప్లాట్' సంస్థ ద్వారా 5500 లక్షల మంది ప్రయాణించారు.

అతనికి ఏడవాలనిపిస్తోంది. మనసారా ఏడవాలనుంది. మార్తమ్మ చచ్చిపోయింది. మళ్ళీ కనిపించదు. తన ఖర్మానికి తనని విడిచిపెట్టి వెళ్ళిపోయింది.

అతను చివ్వున లేచి నిలబడ్డాడు. గుడిసె తలుపు తోసుకుని విసురుగా బయటికొచ్చాడు.

"బాబోయ్! నా మార్త సచ్చిపోయింది. దాన్నెవరో సంపేశారు. ఒరే గంగేశూ! సూకాలూ! మార్త సచ్చిపోయింద్రోయ్..." అంటూ పిచ్చిగా అరవడం ప్రారంభించాడు.

అప్పటికింకా తెల్లవారడానికి గంట సమయం వుంది.

గూడెంలో జనం అంతా గుమిగూడారు.

ఎవరో లోపలికెళ్ళి చూశారు.

నిజంగానే మార్తమ్మ చచ్చిపడుంది.

రక్తపు మడుగులో పడున్న మార్తమ్మ దగ్గరకెళ్ళడానికి ఎవరూ సాహసించలేదు. బాగా ఎండెక్కాక ఆ పని చేయడానికి పోలీసులొచ్చారు.



* * *

దేశంలో పాపాల కన్నిటికీ ప్రత్యక్ష సాక్షులు పోలీసులే! మంచైనా, చెడైనా ఫ్రరజుట్టలు తప్పవు. మంత్రిగారొస్తే, మరిడమ్మ జాతర జరిగితే ఖాకీ దుస్తుల కాపలా తప్పదు. మర్డరైతే, మనుషులెదురు తిరిగితే - బంద్ జరుపుతామంటే - బంగారం దోచేస్తే వాళ్ళు ప్రత్యక్షమౌతారు. కాలేజీలో పిల్ల అల్లరిచేస్తే - కార్యంపూడిలో రేప్ జరిగితే - పేకాట ఆడుతుంటే - పెద్ద పేరున్న హీరో సినిమా రిలీజైతే - పెరవలి జంక్షన్‌లో పెద్ద యాక్సిడెంటైతే - కోడి పందేల దగ్గర - గుండాటల దగ్గర - పోలీసులు కనిపించని దెక్కడ?

జాతి చరిత్రలో నీతిని కాపాడాల్సింది వాళ్ళే!

పార్టీ మీటింగ్‌లో నాయకుల జేబులు కత్తిరించారని, కార్యకర్తలంతా పోలీస్ స్టేషన్ మీదికి దండయాత్ర చేశారని హెడ్డు సింహాచలం కథ చెబుతాడు.

"అన్నింటికీ మేమే-ఎదవ అచ్చింత లుజ్జోగ్గం" అని నిమిషానికోసారి సణుక్కుంటాడు సింహాచలం-బొ్రర ఎగరేసుకుంటూ.

ఈ మధ్యనే సింహాచలం సొంత ఊళ్ళో నాలుగెకరాల పొలం కొనుక్కున్న సంగతి డిపార్టుమెంటులో అందరికీ తెలుసు.

సైకిలు పోయిందని రిపోర్టిచ్చిన వాడికంటె, సైకిల్ దొంగతనం చేసినవాడిని పోలీసులు గౌరవించాలని సింహాచలం సొంత థియరీ! అందుక్కారణం కూడా అతనే చెపుతాడు. రిపోర్టిచ్చినవాడు-పెద్ద పోజు పెట్టి-పది రూపాయిలిస్తాడు. నేరస్తుడలా కాదు. ఎస్సైగారికి వల్ల కోడి పెట్ట, హెడ్డుకు పది కొబ్బరి కాయలు, స్టేషన్‌కో పాతిక చదివించుకుంటాడు. పాతికేళ్ళ ఉద్యోగ జీవితంలో హెడ్డు నూరేళ్ళ అనుభవం సంపాదించాడు.

అతని కంటె ఘనుడు ఎస్సై కనకరాజు. అనుభవంతో హిమాలయం లాంటివాడు. ఏదేనా కేసొచ్చిందంటే- ఆ కేసులో నికరాదాయం ఎంతో ఖచ్చితంగా లెక్క కట్టి చెప్పగల శాస్త్రజ్ఞుడు. కనకరాజు అంకె లెప్పుడూ తప్పవు.

అతి తక్కువగా మాట్లాడేవాళ్ళలో కనకరాజును ముందు చెప్పాలి. అంతేకాదు-మాటలకీ, చేతలకీ కొంచెం కూడా తేడా కనిపించని మనిషతను.

"దేవుడు పోలీసుల్నెందుకు పుట్టించేడనుకున్నారు- ఓరి సన్నాసుల్లారా! బూమ్మీద అన్నేయం పెరిగిపోయింది- లెగండి! నాయంగా మాసూలు సేసుకోండి! అని గీతాబోధ సేసి మమ్మల్ని పుట్టించేడు. మేం తప్పదు పనుల్ని అరికట్టాలి. అంటే మాసూళ్ళు బాగా సేయాలి. ఒల్లు కొవ్వెక్కి ఓసను గుమ్మం ఎక్కేవోళ్ళకి బుద్ధి రావాలంటే రేటు పెంచాలి. ఎవరికెంత బాకీ అంటే ఆ యిసయం పై నున్నోడికి బాగా తెలుసు. ఆ లెక్క పెకారమే మనం అన్ని ఎవ్వారాలు జరుపుకోవాలి. ఆ లెక్క పెకారమే సి అయి బాబుకీ, డి యస్పీ దొరకి లెక్కలు సెప్పాలి. అంకెలు లేకపోతే, మనకి బతుకే లేదు. ఒకటో తారీకు నాటికి లెక్కలు తేలిపోవాలి-"

ఏప్పుడైనా కంపెనీ ఓనరు సన్నాసమ్మ ఒక చిరునవ్వు నవ్వి, పైట సవరించుకుంటున్నట్టు నటించి, ఆ రాత్రికి కొత్త సరుకు అప్పగించినా- మామూలు మామూలే! దానికీ, దీనికీ ఎటువంటి సంబంధం లేదంటాడు కనకరాజు.

"కాకీ గుడ్డ లేసుకునే ముందు మావోల్లంతా మొకమాటం ఇడిసి పెట్టేయ్యాలి. అవతలో డెవడైనా గానీ అంకెలు తప్పకూడదు-అదీ రూలు!" అని భయంకరంగా నవ్వేస్తాడు కనకరాజు.

మార్తమ్మ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంటాసుపత్రికి పంపించేసి, వరదరాజుని వెంట బెట్టుకుని స్టేషన్‌కి వచ్చాడు ఎస్సై కనకరాజు.



ఉత్తర అమెరికా, బ్రిటన్‌లలో రెండు నెలలు పర్యటించి నృత్య ప్రదర్శనలు ఇచ్చిన కూచిపూడి నర్తకి శ్రీమతి మద్దాలి ఉషాగాయత్రిని ఇటీవల హైదరాబాద్‌లో 'సంస్కృతి' సంస్థ సన్మానించిన సందర్భంలో ఆమెకు జ్ఞాపికను అందచేస్తున్న ప్రముఖ వాస్తుశిల్పి శ్రీ బి.ఎన్. రెడ్డి. శ్రీ కె.వి. భాస్కరరావు, శ్రీ సాయికుమార్ వేదికపై వున్నారు

అతని కవాళ చాలా సంతోషంగా వుంది.

ఈ మధ్య కాలంలో 302, 392, 395 సెక్షన్ల కేసులేం లేవు. చిన్న చిన్న కేసులు చేదు పరిగెల్లాంటివని కనకరాజు నిర్వచనం. పోలీసులు ఎంతో చక్కగా పని చేస్తున్నారని పై అధికారులకి తెలియాలంటే- నెలకోసారో- రెణ్ణెల్లకోసారో ఒక గ్రేవ్ జరగాలి-లేదా పెద్ద మర్డర్ జరగాలి. అతని భాషలో - "డెకాయిటీ అంటే ఏంటి- పులస పులుసులాంటిది"

"సర్వేజనా స్సుఖినోభవంతు" అని సమాజ శ్రేయస్సు కోరడం అందరి కర్తవ్యమైతే- "దేవుడా! ఇయ్యాల పెద్ద కేసు తగిలించు" అని పోలీసులు కోరుకుంటారని కనకరాజు వివరిస్తాడు.

"మా ఆయనకి ఎంటనే ప్రమోసను వొచ్చెయ్యాలి ఎంకన్నబాబూ! నీ కొండ కంపించి, గుండు సేయించు కోమని సెప్తాను. పెద్ద మర్డర్ కేసు జరిపించు" అని నాల్రోజుల క్రితం మొక్కుకుంది ఎస్సై కనకరాజు పెళ్ళాం సావిత్రి.

ఆమె స్వయంగా ఎస్సైగారి కూతురు.

ఆమె పెళ్ళయ్యేనాటికి కనకరాజు వట్టి కానిస్టేబులు మాత్రనే!

"మా సాయిత్తిరి పెద్ద పతివ్రత. నాకు సెమోసను ఎందుకొచ్చింది? మా సాయిత్తిరి సేసిన పూజలకి మురిసి ఏడుకొండలోడు నన్ను గబగబా పైకెక్కిం చేసేడు. మా ప్రిమేల్ చాలా తెలివైందయ్యా-టీవీతో సహా అన్నీ అముర్చుకుంది. రోజుకి మినియం ఒక్కొంౖదైనా జమ కట్టాపోతే నా వైపు ఊరుకోదు. అది మరీ గట్టి లెక్కల మనిసి. సిన్నప్పుడది అచ్చరాలు నేర్చుకో లేదంట- అంకెలు తప్ప" అని రాక్షసుడిలా నవ్వుతాడు కనకరాజు.

ఎస్సై కనకరాజు ఏనుగులా వుంటాడు. బకాసురుడిలా తింటాడు. బకెట్ల కొద్దీ తాగుతాడు. ఎప్పుడూ పెళ్ళాం గురించే వాగుతాడు. కుంభకర్ణుడిలా గుర్రెడతాడు.

తన సింహాసనంలో కూచ్చుని, ఖరీదైన ఫిల్టర్ సిగరెట్ వెలిగించి- కాలూపుకుంటూ- ఒక పెద్ద దమ్ము లాగి- "నీకేమైనా బూవుందా?" అనడిగేడు కనకరాజు- వరదరాజు స్టేటస్ అంచనా వేస్తూ.

గుర్రప్పందాల్లో వున్నదంతా పోయిన వాడి పోజు పెట్టి, వరదరాజు తల అడ్డంగా తిప్పాడు.

"నీకేం పనిరా?"

"సీను ఫేక్టరీలో పని సేత్తానండి-"

"ఎవరిదది?"

"బగమంతం గోరిదండి-"

"నీకేమన్నా పెట్టుబడి పెడతాడా?"


ఆ ప్రశ్నకి అర్థం తెలీలేదు. వరదరాజు నోరు వెళ్ళబెట్టాడు. పోలీసు స్టేషన్‌లో అడుగు పెడితే చాలు- ఎంతో కొంత డబ్బు అవసరమౌతుందని వరదరాజుకు తెలీదు. ఆ మాట చాలా మందికి తెలీదు. డబ్బుంటే చాలు- దబ్బున పనులౌతాయని అనుభవం వున్న వాళ్ళకే తప్ప-మిగతా వాళ్ళకెలా తెలుస్తుంది?

"ఇప్పుడు సెప్పరా-

నీ పెళ్ళాన్ని ఎందుకు సంపేసినావో?-"

వరదరాజుకు కళ్ళు బైర్లుగమ్మాయి. ఒక్కసారిగా భోరుమని ఏడిచాడు.

"నా పెల్లాన్ని నాను సంపుకున్నానా?- ఎస్సై బాబూ! అన్నేయంగా మాటలాడక! అది దేవత బాబూ! దాన్ని నాను సంపుకుంటానా? ఎంత మాట న్నారు బాబూ!" అంటూ లబో దిబోమన్నాడు.




రాత్రి చిత్తుగా తాగొచ్చింది చాలక, ప్రొద్దున్నే 'హేంగో వర్ పెగ్'కి తయారయినందుకు తారాస్థాయిలో లేచింది తారామణి. భార్యామణి తాకిడికి తట్టుకోలేక త్రారోడ్డు మీదికొచ్చి పడ్డాడు తాండవకృష్ణ.

జన్మలో మొదటిసారిగా ఆలోచించడం మొదలు పెట్టాడు. నిజమే! తను రేసులకీ, తాగుడికీ, సిగరెట్లకీ రోజూ ఎంతతగలేస్తున్నాడు!! ఈ సొమ్మంతా జాగ్రత్తగా దాస్తే — నాలేళ్ళలో పిల్ల పెళ్ళి చెయ్యాలి. దర్జాగా చెయ్యొచ్చు గదా! ఒక పక్క ఇలా అనుకుంటూనే వున్నాడు, ఇంకో పక్క మంచి సిగరెట్ తాగాలనే ఊహ, అతనికి తెలియకుండానే అతని చేతిని జేబులోకి నెట్టేసింది. సిగరెట్ తీసి నోట్లో పెట్టాడు. అదే క్షణంలో ఓ చెయ్యి ముష్టి చిప్ప కళ్ళ ముందర కనబడింది. దాని తాలూకు కంఠం, "రెండ్రోజులైంది సార్, అన్నం తిని. ఏదైనా ధర్మం చెయ్యండి సార్. ఆకలేస్తోంది" అని విని పించింది.

ప్రమత్తంగానే, లేక అలవాటయిన చిలిపితనం మూలంగానే వాడి చేతిలోఓ సిగరెట్ వెయ్యబోయాడు తాండవకృష్ణ.

వాడు చెయ్యి వెనక్కి తీసుకుని, "ఇంత అన్నం పెట్టించండి సార్, మీకు పుణ్యముంటుంది" అన్నాడు.

"ఏమిటి? సిగరెట్ త్రాగవా?" సిగరెట్ వెలిగిస్తూ ఆశ్చర్యంగా అన్నాడు తాండవ.

"అలవాటు లేదుసార్".

కాస్సేపు నిదానించి వాడికేసి చూశాదు తాండవ.

## గతి

చదువుకున్నవాడిలా కనిపిస్తున్నాడు, సిగరెట్ అలవాటు లేదంటాడేమిటి? "సర్లే పద! సరదాగా అలా బార్ కెళ్దాం" అని ఆహ్వానించాడు.

"ఆకలేసి ఛస్తుంటే, బార్ ఏమిటి బాబు!" అన్నాడు వాడు దీనంగా.

"అక్కడ ఫుడ్ కూడా పెడ్తారోయ్" అన్నాడు

ఏడిచే వాళ్ళని ఎందరినో చూశాడు కనకరాజు. కనకరాజు లెక్క ప్రకారం స్టేషన్ గుమ్మం ఎక్కిన వాడికి చివరికి మిగిలేది ఏడుపే! మేజర్ ధాబరీ జరిగినా, మర్డర్ కేసులో పది మంది పోయినా ఫిర్యాదుదారు ముందొకసారీ! చివరగా మరోసారీ గొల్లుమనక తప్పదని కనకరాజు వ్యాఖ్యానిస్తాడు.

తెలివైన వోడెప్పుడూ మా జోలికి రాడు. అది బాగా గుర్తుంచుకో!'' అంటాడు కనకరాజు అందరితోనూ.

''నాను తాగొచ్చి దాన్ని తన్నినా, అది నన్ను పేనం లాగ సూసుకుంది బాబూ! ఏ దొంగనాకొడుకో దాన్ని సంపేసాడు. ఆడిని పట్టుకుని సితక పొడిసెయ్యండి. అంతేగాని- నా దేవతని నాను సంపుకుంటానా?'' అంటూ ఎస్సై కాళ్ళు పట్టుగున్నాడు వరదరాజు.

పాదపూజ చేయించుకునే హక్కు కొందరిదైతే, ఆ అదృష్టం మరి కొందరిది.

''నువ్వేరా- నువ్వేరా నీ పెల్లాన్ని సంపింది. తాగిన మైకంలో దాన్ని కుల్ల బొడిసేసి సంపేశావ్! దొంగలమ్డి కొడకా! ఇంకా అరువేదుత్తావెందుకురా? నా సర్వీసులో నేను దొంగ అంటే సాలు-ఆడు దొంగే! నువ్వు కూనీ కోరువురా అంటే -ఆడు కూనీకోరే! సుప్రీం కెల్లినా నా మాటకి తిరుగులేదు'' అంటూ ఎస్సై తీర్పు చెబుతూంటే వరదరాజుకు మతిపోయింది.

నేలబడి దొర్లాడు. ఏడిచి మొత్తుకున్నాడు. తనకేం తలీదని నెత్తీనోరూ బాదుకున్నాడు. ప్రయోజనం లేక పోయింది.

''నాను పీకల్దాకా తాగిన మాట సత్తెవే బాబో! రావల యిగురొండింది మార్త. నాను సుబ్బరంగా తిని తొంగు న్నాను. మెలుకువొచ్చి సూత్తే అది సచ్చి పడుంది. అంతకన్నా నాకేం తెల్దుబాబో!'' అంటూ మొత్తుకు న్నాడు వరదరాజు.

ఎస్సై కనుసైగ చేశాడు. వరదరాజును లాకప్‌లో పడేశారు.



ఇటీవల అమెరికా పర్యటన చేసి వచ్చిన సాంస్కృతిక సంస్థ 'కిన్నెర' సభ్యుల అభినందనార్థం రాజధాని నగరంలోని కొన్ని సంస్థలు ఏర్పాటుచేసిన సభలో ధ్వన్యనుకరణ చేసిన చిల్లర సుధాకర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న విఖ్యాత వాస్తుశిల్పి శ్రీ బి.ఎన్.రెడ్డి

ఆ గదికి కిటికీల్లేవు. అచ్చు పాయిఖానా దొడ్డిలా వుంది. నల్లటి మదించిన ఏనుగుల్లా వున్న దోమలు పెద్ద పెద్ద విద్వాంసుల్లా సంగీతం పాడుతూ స్వాగతం చెప్పాయి. ముద్దెట్టుకుని మరీ పలకరించాయి. నల్లటి చీకటి ఆత్మ బంధువులా అక్కడుంది. పగలంతా వరదరాజు అక్కడే పడున్నాడు. అతని కోసం స్టేషన్ కెవరూ రాలేదు. ఆపద లోంచి బయటపడడానికి అతని దగ్గర వందలూ, వేలూ లేవు.

దేవత లాంటి మార్తమ్మ చచ్చిపోయిందని ఒక వైపు బెంగ. ఆపద మీద పడిందని మరో వైపు దిగులు-

పన్నెండు గంటల్లోనే వరదరాజు మానసికంగా బాగా చితికిపోయాడు.

రామారావని ఆ స్టేషన్లో ఒక బకాసురుడున్నాడు. ఫినిషింగ్ యివ్వడంలో బాగా ఆరితేరిన జగజ్జెట్టీ! ఆ కానిస్టేబిల్ చేతిలో వరదరాజుకు ట్రీట్‌మెంటిచ్చారు. కొట్టినట్టు తెలీకుండా, అరికాళ్ళ మీద అద్భుతంగా కొట్టారు. బట్టలు విప్పేసి, రహస్యమైన చోట సూదులు గుచ్చారు. గోళ్ళ కింద రంధ్రాలు పొడిచారు. వరదరాజు బాధకి అంతు లేదు.

''ఒప్పేసుకోరా ఎదవ నాకొడకా! నీ పెల్లాన్ని నువ్వే సేతులారా సంపుకుని, మమ్మల్నిలా ఎందుకు సంపుతావురా? దొరగారేమో పోసు మీద పోసు పేసేత్త

దమ్ములాగుతూ తాండవకృష్ణ.

''అయితే వస్తానుసార్! కాని మందు తాగలేను, సార్'' ఖరాఖండిగా చెప్పాడు.

నిర్ఘాంతపోయి దీర్ఘంగా చూడసాగాడు వాడికేసి. కొంతసేపాగి వాడికేసి జాలిగా చూస్తూ, ''పోనీ... రేసు లైనా ఆడావా ఎప్పుడైనా?'' అన్నాడు.

''నన్నెందుకు సార్ పరీక్షిస్తారు? నాకలాంటి అల వాట్లేమీ లేవు. నిజంగా చాలా ఆకలిగా వుందిసార్. రేసులకీ, లాటరీలకీ తగలేస్తానని అనుమానంగా వుంటే, డబ్బులొద్దు సార్, ఇంత అన్నం పెట్టించండి చాలు. మీ పేరు చెప్పుకుని బతుకుతాను'' దీనాతిదీనంగా వుంది వాడి గొంతు.

తాండవకృష్ణకేదో తళుక్కుమంది. వెంటనే ఓ నిర్ణయానికొచ్చి ''ఆల్ రైట్ పద!'' అని వాణ్ణి వెంట పెట్టుకుని ఇంటికి తీసుకొచ్చాడు.

తారామణికి విషయం వివరించి, ''వాడికి అన్నం పెట్టగలవా?'' అని అడిగాడు.

ఆశ్చర్యపోయింది తారామణి. ఎవరో గ్రహాంతర వాసిని చూసినట్టుగా కాస్సేపు భర్తని నిదానించి చూసింది. అతని ముఖం చాలా మామూలుగా వుంది.


ఆకలిగొన్నవాడిని ఇంటికి పిలిచి మరీ అన్నం పెట్టేంత సద్బుద్ధి భర్తకి కలిగినందుకు తెగ ఆనందపడి పోయింది. సంతోషంగా వాడికి అన్నం పెట్టింది. వాడు ఆ దంపతులిద్దర్ని మనసారా దీవించి వెళ్ళిపోయాడు.

చేతులు కొంగుకి తుడుచుకుంటూ, ''ఏం మహాను భావా! హఠాత్తుగా ఇంత సద్బుద్ధి కలిగింది తమకు? ప్రొద్దుటె నా ఉపన్యాసం పన్జేయలేదు కదా కొంపదీసి?'' అంటూ భర్తకి దగ్గరగా వచ్చింది.

''లేదు''; కళ్ళు మూసుకుని సమాధానం చెప్పాడు తాండవకృష్ణ. ''సిగరెట్లూ, మందూ, రేసులూ ఇత్యాది అలవాట్లేమీ లేనివాడి గతి ఎలా వుంటుందో నీకు ఒక్క సారి చూపిద్దామని చేశానంతే'' అని గిరుక్కున వెనక్కి తిరిగాడు. వంకరటోకర ఆడించుకుంటూ, పెంపుడు



కుక్క తాండవకృష్ణకీ, తారామణికీ మధ్య అల్లరి చేయ సాగింది.



ఇటీవల ఇస్కస్ తరవున రష్యా పర్యటించి వచ్చిన శ్రీ ద్విభాష్యం రాజేశ్వరరావును విశాఖ పట్టణం కిన్నెర థియేటరులో సన్మానిస్తున్న ఆంధ్ర బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జి. మాలకొండారెడ్డి

న్నాడు. మర్డరంటే మా పేనాలు పోయినట్టే! ఎస్పీ దొర గారికి ఏం సమాదానం సెప్పాలో తెలిసి సావడం లేదు. హూనీకోరుని ఎక్కడని ఎతకం? నువ్వొప్పేసుకుంటే బతికి బయటపడతాం-'' అంటూ ఎస్నై ముప్పొద్దులా బరుస్తున్నాడు. కానిస్టేబిల్ రామారావు కళ్ళెర్రజేసి కరుస్తున్నాడు.

ఒక రోజు సాయంకాలం పీచు ఫాక్టరీ యజమాని భగవంతరావు చూడడానికి వొచ్చాడు.

''ఎందుకు సేసేవురా ఇటుమంటి ఎదవ పని-'' అని అతను పరామర్శించబోతే వరదరాజు బోరు మన్నాడు.

''నానేం ఎరగను బాబో! నన్నెలాగైనా బయటికి తీసికెల్లండి- మీ రుణం ఎలాగోలాగ తీర్చుకుంటాను. మీరు కర్చుపెట్టండి- నా సెర్మం అమ్మి అప్పు తీరుత్తాను-'' అంటూ కాళ్లా వేళ్లా పడిపోయాడు.

''సూద్దారి-'' అని చెప్పి భగవంతరావు వెళ్ళి పోయాడు.

అతనేదో చేస్తాడని, ఈ నరకం నుంచి విముక్తి లభిస్తుందని ఆశించిన వరదరాజుకు మరింత యాతన ఎదురైంది. ఉదయం, సాయంకాలం ఉతికి ఆరేస్తాంటే ఎంత మొండి ఘటమైనా ఎంత కాలం తట్టుకుం టుంది? మూడో రోజు రాత్రి పదకొండున్నరకు, కడకు వరదరాజు ఒప్పేసుకున్నాడు.

''బాబో! నానే సంపేను. నా మార్తని నానే సంపుకున్నాను. అవును బాబో! నానే సంపేను. తాగిన మైకంలో దాన్ని పొడిపి సంపేను. ఒళ్ళు కొవ్వెక్కి ఆ దేవతని సంపుకున్నాను. నిజవే ఎస్నై బాబూ! నన్ను మీరింక సంపకండి! నాను ఒప్పేసుకుంటున్నాను. నన్నింక యిడిసిపెట్టెయ్యండి బాబో!''

ఎనుబోతెక్కిన ధర్మరాజులా ఎస్నై కనకరాజు అర గంట ఆగకుండా నవ్వేడు

''ఏంటనుకున్నావ్‌రా పోలీసులంటే-లాటీ దెబ్బ తగిల్తే-నువ్వొప్పుకుంటావా- నీ బాబొప్పుకుంటాడా? నిజం సెప్పించాలంటే-పోలీసోడికే సెల్లింద్రా- ఏడ్డా నీ


నవభారత్ 87 - జులై విడుదలలు

ఈ దశాబ్దపు సాటిలేని మేటి నవలా రచయిత

యండమూరి వీరేంద్రనాథ్

సరికొత్త నవలా శిల్పంతో, నూతన తరహా కథనంతో

అచ్చ తెలుగు వాతావరణంలో సృష్టించిన నవల

* వెన్నెల్లో గోదారి రూ. 16-00

............. మరియు .............

* మేఘన - పుట్టగుంట గోపీచంద్ 12-00

(యువతరపు ఉత్సాహాల కోరస్! నవయువరాగాల సవ్వడి - పాఠకులకొక నవలా సమ్మోహనాస్త్రం!)

* అమెరికాలోని తెలుగు కుటుంబాల కష్ట సుఖాలను జయాపజయాలను మనస్సుకు హత్తుకునేలా

యార్లగడ్డ కిమీర అందించిన నవలా దర్పణి

* శుభాంజలి - (ప్రభ వారపత్రిక సీరియల్) 25-00

* ఛూడుచూడు అమెరికా! (జ్యోతి ,, ) 20-00

* చెవి ముక్కు గొంతు బాధలు - వ్యాధులు

Dr. T.V. కృష్ణారావుగారి వైద్య విజ్ఞాన గ్రంథం 10-00

అన్ని బుక్‌స్టాల్స్‌లోను లభించును. * అడ్వాన్స్ పంపిన VPPలో పంపబడును

నవభారత్ బుక్‌హౌస్

కార్ల్‌మార్క్స్ రోడ్ - విజయవాడ - 520 002



శ్రీ వివేకానంద పబ్లిక్‌స్కూల్

(సాయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (రిజిష్టర్డ్) యాజమాన్యంలో)

శిరిగుప్ప - బళ్ళారి జిల్లా - కర్నాటక

CBSE స్కీము క్రింద N.C.E.R.T. సిలబస్‌తో బాల బాలికల కోసం నడుపబడుతున్న ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్.

L.K.G, U.K.G, I, II మరియు III తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి. కొత్త విద్యార్థులకు 10-7-87 నుండి తరగతులు ప్రారంభించ బడును.

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ కోసం రూ. 15/- మరియు రూ. 2/- పోస్టేజి చెల్లించి కరస్పాండెంట్ నుంచి పొందవచ్చును.

వివరాల కోసం సంప్రదించండి!

కె. సాయిబాబ

కరస్పాండెంట్

TEJA ADS.

పని కానియ్!! మేజిస్ట్రేటు బాబు ఎదురుసూత్తుం టాడు-'' అంటూ ఆర్డరు జారీ చేసి, టేబిల్ మీదికి కాళ్ళు చాపుకుని ఫిల్టర్ సిగరెట్ వెలిగించాడు.

** ** **

కిటికీ ఊచల వెనక వరదరాజు.
అతను డబ్బులేని మనిషి.
రాజకీయంగా దన్నులేని మనిషి
ఆపదలో అడ్డుపడడానికి నా అన్నవాళ్ళెవరూ లేని మనిషి
డబ్బుంటే అన్నీ కొనుక్కో వొచ్చని తెలీని మనిషి
తెలిసినా, చేతిలో డబ్బులేని మనిషి
డబ్బున్న వాళ్ళెవరూ తనకు అండగా లేని మనిషి
అతను అన్ని విధాలా అశక్తుడు
అందికే అతను కిటికీ ఊచల వెనక్కు చేరాడు.
భగవంతరావేదో ఆదుకుంటాడని, ఆపద నుంచి అడ్డు కుంటాడని ఆశ పెట్టుకున్న అమాయకుడు.

''నిజవే-తాగిన మైకంలో-దాన్ని నానే సంపేను. అవును-నానే సంపేను-'' అనుకుంటూ ఒంటరిగా-పర ధ్యానంగా-మౌనంగా-కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ-ఫరాగ్గా-
కిటికీ ఊచల వెనక వరదరాజు.
రిమాండులో ఎన్నో పగళ్ళు-
నిద్ర కూడా లేని ఎన్నో రాత్రులు.
''మార్త లేకపోయాక-ఇంకా ఈ బతుకెందుకు?''
అనుకున్నాడు వరదరాజు.
అనుకున్నాడే గాని-జరిగేదాన్ని దేన్నీ అతను అడ్డుకోలేడు-
ఆ సంగతి అతనికి పూర్తిగా తెలుసు.
అందుకే అతను కోర్టులో 'నిజం' చెప్పేశాడు

''అవును బాబో! నా మార్తని నానే సంపుకున్నాను. రావల యిగురు తిని- ఆ రాత్రి-నిజమే-నానే-ఎందుకో తెలీదు- మీరింక-ఇంకేవీ అడగొద్దు బాబో-దాన్ని పొడిసి సంపేను. నా దేవతని-నానే-''

అతను బోనులో కుప్పకూలిపోయాడు.

అతను చేసిన నేరానికి దయదలచి కోర్టు వారు- అతనికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

-2-

ఊరు పెద్దదైంది. పూర్తిగా మారిపోయింది.
అక్కడా అక్కడా డాబాలు.
పట్నం నాగరకత అంతా దిగుమతైనట్టుంది.
ఓ కాపీ హోటల్-బ్రాందీ షాపు-రెండు ఫ్యాన్సీ షాపులు-
మట్టి రోడ్డు తార్రోడైంది.
ఊరి చివరి రెండు బ్రోతల్ కంపెనీలు.

పన్నెండేళ్ళ తరవాత తిరిగొచ్చిన వరదరాజుకి తన గుడిసె కనిపించలేదు. అక్కడెవరో అందమైన మేడ కట్టుకున్నారు.

భగవంతరావు పీచు ఫాక్టరీ బాగా పెద్దదైంది. అతను బాగా సంపాదించాడు. వ్యాపారం కూడా పెరిగింది.

మనిషి బాగా కండబట్టాడు. మెడలో సన్నటి బంగారు గొలుసు. వేళ్ళకి బంగారు ఉంగరాలు-పెద్ద బొజ్జ-



నవ్వులో హుందా!

అతనికి క్షణం తీరిక లేదు. ఎప్పుడూ ఎవరో ఒకరు- సలహాల కోసం వస్తూనే వుంటారు.

ఈ మధ్యనే అతను వలభై ఎకరాల ప్లాటు కొన్నాడు. అందులో కొబ్బరి మొక్కలు పెంచాలి. డిస్కషన్‌లో వున్నాడు.

సార్! మీకోసవంట-ఆడెవడో వచ్చేడు-'' అని ఆఫీసు బోయ్ చెప్పాడు.

అతను అద్దాల గదిలోంచి బయటికొచ్చేడు.

సిగరెట్ పీక విసిరేసి, కళ్ళు చిట్లించి చూశాడు.

వరదరాజు రెండు చేతులూ జోడించాడు.

''హోరి- నువ్వు వరదరాజువు గదా- సిచ్చ అయి పోయిందేంట్రా- ఇలాగొచ్చావేంటి?'' అనడిగేడు భగ వంతరావు, ఖరీదైన సిల్కు లాల్చీ చేయి పైకి మడుస్తూ.

వరదరాజు అతని కాళ్ళని చుట్టేశాడు.

ఏళ్ళ తరబడి ఏడ్చి ఏడ్చి కళ్ళెండిపోయాయి.

''గుడిసె లేదు బాబో- నానెక్కడుండాలో తెలీదు. నన్ను మళ్లీ పనిలో ఎట్టుకోండి- మీ కాళ్ల దగ్గరే పడుంటాను-'' అని భోరుమన్నాడు వరదరాజు.

''సీసీ! ఏంటా ఏడుపు- లెగు - నువ్వెంత గోరం సేసినా నిన్నిడిసి పెట్టనా- ఇక్కడే పడుండు.'' అంటూ వరదరాజుని లేవదీశాడు భగవంతరావు.

భగవంతరావు ఆఫీసు బాయ్‌ని పిలిచాడు.

వరదరాజుని అటు పక్క షెడ్డులోకి తీసికెళ్ళమని చెప్పాడు.

* * *

జైలు జీవితం మానసికంగా బలహీనుణ్ణి చేస్తుంది. మనిషికి ఒంటరితనం నిజంగా జైలులాంటిదే! పైపెచ్చు తాను జైల్లో వున్నాననే భావన రక్తంలోని వేడిని చల్లార్చే స్తుంది.

వరదరాజుకి ఫేక్టరీ పనితోనే సరిపోతోంది. అతను ఎవరితోనూ మాట్లాడడు. అప్పుడప్పుడు మాత్రం తనలో తాను మాట్లాడుకుంటాడు. ఉండుండీ వెర్రిగా నవ్వుకుంటాడు. అతను తన జైలు జీవితాన్ని పూర్తిగా మరిచిపోవడం కోసం ఏదో పని కల్పించుకుని, ఆ పనిలో పూర్తిగా నిమగ్నమైపోతాడు. కొబ్బరి డొక్క నాన బెట్టడం, వచ్చిన కూలీల మస్తరు వేసుకోవడం, తయా రైన పీచును ఎండలో వేయించడం, పీచును ప్రెస్సింగ్ మిషన్లలో వేయించి బేళ్ళు తయారుచేయించడం, వాటికి గోనె ముక్కలు చుట్టి నంబర్లు వేసి రెడీ చేయించడం- ఇలా క్షణం తీరిక లేకుండా అన్ని పనుల్లో తానే కనిపిస్తూ- అక్కడ మరో వ్యక్తి అవసరం లేదన్నంత దీక్షతో- పనులు చేయడంతోనే రోజులు గడుపు తున్నాడు.

ఫ్యాక్టరీ ఆవరణలో పూలమొక్కలు నాటాడు. నర్సరీల నుంచి నాణ్యమైన, ఖరీదైన, అపూర్వమైన రకరకాల మొక్కలను తెప్పించుకున్నాడు. ఫ్యాక్టరీ ఆవరణ ఒక నందనోద్యానవనం అయింది. తీరిక సమ యాల్లో నీళ్ళు పోస్తూ, అవసరమైన వాటిని అందంగా కత్తిరిస్తూ, ఆ ప్రాంతాన్ని అందమైన పచ్చదనంతో నింపేశాడు.

వరదరాజు వచ్చినప్పటి నుంచి భగవంతరావు పని



ఇటీవల విజయవాడలో జరిగిన 'చైతన్యరథం' చిత్ర అభినందన సభలో ప్రసంగిస్తున్న దర్శకుడు ధవళ సత్యం

తేలిక్కైంది. కలకత్తా, బొంబాయి కంపెనీలతో కరస్పాండెన్స్, వచ్చి పొయ్యే స్నేహితులతో బాతాఖానీ, ఊళ్ళో రాజకీయాలు- అతనికిప్పుడు ఎంతో హాయిగా వుంది.

ఓ పది రోజులు గడిచాయి.

ఆ సాయంకాలం వరదరాజును పిలిచి చిన్న మీటింగ్ పెట్టాడు భగవంతరావు.

"నువ్వు తిరిగొచ్చావ్! రోజువారీ పన్లన్నీ సూసుకుంటున్నావ్- ఇంక నాకు బెంగ లేదురా! జరగకూడందేదో జరిగింది. దాని గురించి నువ్వేం పట్టించుకోమాక! నువ్వు దాన్ని సంపాలనుకున్నావా- అదలాగైపోయిందంతే! అదంతా మర్చిపోరా! నువ్వు ఊ అంటే మల్లీ సక్కటి పిల్లని చూసి సేసేత్తాను" అంటూ ఊరడించబోయాడు.

వరదరాజు అతని కళ్ళల్లోకి చూశాడు. ఏదో చెబుదామనుకున్నాడు.

ఆ చూపు చూసి భగవంతరావు, వరదరాజు ఏం మాట్లాడుకుండానే, తన పని మీద వెళ్ళిపోయాడు.

జరిగిందంతా మరిచిపోవాలని వరదరాజు ప్రయత్నం. మళ్ళీ పెళ్ళి పేరెత్తి అంతా జ్ఞాపకం చేశాడు భగవంతరావు.

మార్తమ్మలాంటి పిల్ల మళ్ళీ తనకి దొరుకుతుందా? అయినా- తనకి మళ్ళీ పెళ్ళెందుకు? చెడ తాగి, ఒళ్ళు తెలీని ఆవేశంలో ఆ పిల్లని కూడా తాను చంపేస్తే—?

ఆ రాత్రి మార్తమ్మ సింగారించుకుని వచ్చి అతని పక్కలో పడుకున్నట్టనిపించింది. "మార్తా!" అని ప్రేమగా పిలవాలనుకున్నాడు. మెలకువ వచ్చేసింది.

పాడికళ్ళు పడి, ఇంక నిద్ర రాక, అటూ యిటూ తిరుగుతుండగానే ····· తెల్లవారిపోయింది.

* * *

అవాళ విజయదశమి!

ఫ్యాక్టరీలో పూజ. పెద్ద హడావిడి.

వర్కర్లంతా కొత్త బట్టల్తో హుషారుగా వచ్చారు.

భగవంతరావు సరికొత్త మిషనొకటి తెప్పించాడు.

అవాళ ప్రారంభోత్సవం.


# సంయుక్త కేటరర్స్
## (హోటల్ తిలోత్తమ)

బస్‌స్టాండ్ దగ్గర, విజయవాడ-2 Ph: 73201 (9 Lines)

మీ కోసం ఎన్నో సదుపాయాలు:

* ఏ.సి, నాన్ ఏ.సి రూములు
* ఎటాచ్‌డ్ బాత్, ఫోన్, ఛానల్ మ్యూజిక్‌తో సువిశాలమైన గదులు.
* అద్దె అతిస్వల్పం (సింగిల్ రూమ్ రూ. 35/- మొదలు)
* బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌కు అతిదగ్గర
* విశాలమైన పార్కింగ్, కాన్ఫరెన్స్ హాల్ ఏ.సి, నాన్ ఏ.సి, రెస్టారెంట్లు మరియు మీ ప్రయాణ ఏర్పాటుకు ట్రావెల్ ఏజెంట్ కూడ.
* హైదరాబాద్ (ఫోన్: 65208, 66225) మరియు గుంటూరు (ఫోన్: 21174) లలో కూడా రిజర్వేషన్ సౌకర్యం

TEJA ADS

నెలవారీ అద్దెపైకూడా రూములు కలవు!



మనతో చాలామందికి.

* పెళ్ళి ఒక జీవన గమ్యం!
* కొంతమందికి అదొక మజిలీ!
* కొంతమందికి అదొక ఆశ్రయం!
* కొంతమందికి అదొక ముసుగు!
* మరి కొంత మందికి అది ఒక ఆసరా!
* ఇంకా కొంతమందికి అది ఒక యాక్సిడెంట్!
* కాని, బహుకొద్దిమందికి మాత్రం అది ఒక ప్రేమ పూరితమైన సంపూర్ణ జీవితం!
* దీన్ని కోరుకున్న ఒక సుకుమారికి ఎదురైన అనుభవ మాలికకి అక్షర చిత్రీకరణ!!

# యద్దనపూడి సులోచనారాణి

క్వాజీ (QUASI) డైరెక్ట్ నవల

## సుకుమారి

వెల: 25 రూ.

జులై 1 విడుదల



ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003.

ఫారిన్ ఎక్స్‌పోర్ట్‌కు పెద్ద ఆర్డరు వచ్చిందట.

అతని అట్టహాసానికి అంతు లేదు.

కొత్తగా కొంతమంది అప్పాయింటయ్యారు.

ఆవరణంతా రంగు జెండాలు కట్టారు. మామిడాకుల తోరణాలు- రంగు రంగుల బుడగలు.

పట్టణం నుంచి ఎమ్మెల్యే చిట్టిబాబుగా రొచ్చేరు. జాతీయ పతాకం ఎగరేశారు. ఊళ్ళో పెద్దలంతా పెద్ద లారీల్లో దూరి హుందాగా వచ్చారు. స్కూలు పిల్లలొచ్చి చాక్లెట్లందుకున్నారు.

మిషన్లన్నిటి దగ్గరా కొబ్బరి కాయలు కొట్టారు. కోళ్ళు కోసేరు. కొత్త మిషన్‌కు కట్టిన రిబ్బన్‌ను చంటిబాబు గారు కొత్త కత్తిరితో కత్తిరించారు.

వర్కర్లంతా మాంచి హుషారుగా వున్నారు.

భగవంతరావు మనస్సు గాలిలో తేలిపోతున్నట్టుంది.

ఎమ్మెల్యేగారు రావును గొప్ప అదృష్టవంతుడని పొగిడారు. భవిష్యత్తులో ఇంకా పైకొస్తాడని కూడా అన్నారు.

"కొందరు వాళ్ళకోసమే బతుకుతారు. మరి కొందరు ఇతరులను బతికించడం కోసం బతుకుతారు. భగవంతరావు నిజంగా భగవంతుడు. అతని నీడన మీరంతా బతుకుతున్నారంటే - మీ పిల్లా పాపా బతుకుతున్నారంటే- ఇదంతా ఈ ఊరు చేసుకున్న పుణ్యం. భగవంతరావు ఇటువంటి ఫ్యాక్టరీలు మరో పది ప్రారంభించాలని, వేలకొద్ది జనానికి బతుకు తెరువు చూపించాలని కోరుతున్నాను. ఇంక మా సహకారం అంటారా- అతని చెప్పటికే వుంటుంది."

చిట్టిబాబుగారి పెద్ద ఉపన్యాసాన్ని నెమరేసుకుంటూ భగవంతరావు మరో పెగ్గు లాగించాడు.

వర్కర్లంతా యిళ్ళకి వెళ్ళిపోయి, అదే పని మీద వున్నారు.

అప్పటికే భగవంతరావు పని తల్లకిందులుగా వుంది.

"ఒద్దు బాబూ- ఇంక దుకానం సద్దేత్తాను- రేపు సూసుకుందారిలే" అన్నాడు వరదరాజు.

"ఒరే వరదా! నువ్వు కూడా ఒక సుక్కేసుకోరా-"

వరదరాజు వొణికిపోయాడు.

"వొద్దు బాబో! నాను తాగనని మాఁత్తమీద ఒట్టేసుకున్నాను."

"సీ ఎదవా! తాగమంటుంటే ఒట్టంటావేంట్రా- ఉరేయ్! తాగనోడు వచ్చే జన్మలో గాడిదై పుడతాడ్రా-"

భగవంతరావు లేచి నిలబడ్డాడు.

గ్లాసులో రెండు పెగ్గులు పోసి- ఫ్రిజ్ నీళ్ళతో గ్లాసు నింపాడు.

నీళ్ళు అతని లాల్చీ మీద వొలికాయి.

"ఉరేయ్- నేవన్ట్రా- మంచి నీళ్ళొలికాయ్- లాల్చీ మీద. నేవన్ట్రా- సాలాకాలానికి నేవన్ట్రా-" అంటూ, ఆ గ్లాసు వరదరాజు కందించాడు.

వరదరాజు చెయ్యి వొణికింది. మనసు వొణికింది. శరీరమంతా వొణికింది.

"నాను తాగను బాబో! తాగితే మనిసిని కాదు. నాను తాగేసి మాఁర్తని సంపుకున్నాను- నా మాఁర్తని సంపుకున్నాను-"



భగవంతరావు చేతిలో గ్లాసుని టీపాయ్‌మీద పెట్టాడు. వరదరాజు కాలర్ పట్టుకున్నాడు. అతన్ని పైకి లేవదీశాడు. ఆ చెంపా ఈ చెంపా వాయించాడు.

"తాగరా లం-కొడకా! తాగవంటే సంపేత్తాను- తాగు... తాగరా-"

భగవంతరావు మరీ ప్రేటోగిపోయాడు.

వరదరాజుకు తప్పలేదు.

గ్లాసెత్తి గడగడా తాగేశాడు.

"హోరోరి- బలే సవోడివిరా- అది గొంతుకా- ఇనుపగొట్టమా-"

ఒక భయంకరమైన, విచిత్రమైన నవ్వు.

"మల్లె- ఉరేయ్- ఉంకో గళాసు-"

రెండు పెగ్గుల విస్కీ ప్లస్ గ్లాసు నిండుకూ ఫ్రిజ్ నీళ్ళు ఆ పళంగా వరదరాజు గొంతులోంచి జరజరా కిందికి దిగిపోయాయి.

ఖాళీ గ్లాసు కిందపెడితే ప్రమాదం. ఏం చేయాలో తెలీలేదు. మిడుతూ మిడుతూ చూశాడు. అమాంతం టీపాయ్ మీద పెట్టేసి, ఉడాయించాలని చూస్తే- భగవంతరావు అతన్ని పట్టుకుని- బలవంతంగా కూచో పెట్టాడు.

ఎదురుగ్గా సోఫాలో కూర్చోబోతూ, టీపాయ్ మీద గ్లాసును పక్కకి తన్నేశాడు.

అది భళ్ళున పగిలి- ముక్కలు ముక్కలుగా- రవ్వలుగా-అణువులుగా- గోడకంతా పరుగెత్తి- లైటు వెలుగులో తళుక్కుమంటూ- మిల మిల మెరుస్తూ-

సంబాళించుకుని అతను మెల్లగా కూర్చున్నాడు.

"ఒరే! - విస్కీ తాగితే- ఇంక అంకెలు మరిసిపోవాల్రా-" అంటూ సీసా పైకెత్తి గట గటా-

దాదాపు ఖాళీ అయిపోయింది.

అతని చేతిలోంచి సీసా లాగేసుకున్నాడు వరదరాజు.

పెద్ద నవ్వు నవ్వేడు భగవంతరావు.

"తాగితే నువ్వు మనిషివి కాదని బయం- అంతేనా?" అన్నాడు ఆ నవ్వు మధ్యలో.

తలూపాడు వరదరాజు.

"తాగిన నిసాలో నువ్వు నీ పెల్లాన్ని సంపేసావు- అవునా?-"

మళ్ళీ తలూపాడు వరదరాజు.

"నిజం సెప్పరా వరదా- నీ పెల్లాన్ని ఎవరు సంపేర్రా?-"

ఆ ప్రశ్న విన్నాడు వరదరాజు.

అయినా అర్థం కాలేదు.

మళ్ళీ అడిగేడు-

"ఎవరు సంపేర్రా- నీ పెల్లాన్ని?-"

"నానే సంపేను-"

"ఎవరు సంపేర్రా!"

"నానే సంపేను-"

"ఎర్రెదవ- పోలీసోల్లు నీ సేత అలాగ సెప్పించారు. నువ్వు తలకాయ లేని సన్నాసివి. ఒప్పేసుకున్నావు-"

వరదరాజు తలలో వరద వెల్లువ.

డైనమైట్ పేలుతోంది.

వరదరాజు నోరావలించి వింటున్నాడు.

"ఒరేయ్- నీ పెళ్లాన్ని సంపింది నేనురా- సెయ్యేట్టు కుంటే సెంప పగలగొట్టింది- పెద్ద పతివ్రత- నువ్వు నిండా తాగేసి తొంగుంటే- ఆ రేత్రి దాన్ని- ఎలాగైనా సరే-..."

భగవంతరావుకి వెక్కిళ్ళు వచ్చాయి.

రెండు నిమిషాలాగి మళ్ళీ చెప్పడం ప్రారంభించాడు. గొప్ప అనుభవం గల వేదాంతి ఎంతో మర్మగర్భమైన రహస్యాన్ని చెబుతున్నట్టుగా- ఆ రహస్యం తనకి తప్ప మరెవరికీ తెలియదన్నంత ధీమాగా ఒకవైపు నాలిక మడతబడుతోంది. మాటలు ముద్దగా వస్తున్నాయి. ఏం చెబుతున్నాడో అతనికే తెలీడం లేదు. అంతా గందరగోళంగా వుంది.

"నాలాంటోడ్ని- నేనెంత గొప్పోణ్ణిరా- నన్ను నీ అంటాడా- ఉరే- నువ్వు సెప్పరా- నువ్వే నేనముకో- ఉరే- ఎన్నేల్లు- ఎన్ని నెల్లు- ఓపిక పట్టేన్రా- అది అందం- సిలకలాగ- అయితే- నన్ను- నన్ను- సెంపకాయ కొడతాదా?- నీ ఎదవ బతుకు- దాని- ఎలాగైనా సరే-..."

అవి మాటలు కావు. అక్షరాల ముద్దలు.

అవి మాటలు కావు. వరదరాజు గుండెల్లో ఈటెలు.

అవి మాటలు కావు. రహస్యాన్ని విప్పి చెపుతున్న పేటలు.

అవి మాటలు కావు. మాయతెర దాటి దూరంగా, భయంకరంగా కళ్ళు మిరుమిట్లు గొలిపే కోటలు.

సూర్యోదయానికి ముందు- మంచు తెర కరిగి, చీకట్లు విడిపోయి, ఒక్కొక్కటిగా వెలుగు కిరణం నునువెచ్చగా సోకి-

భగవంతరావు మళ్లీ నవ్వేడు.

"మార్త లొంగలేదురా- అది రాకాసి- అది... అది అందమైన దయ్యం- మరి గొడవ బయటికి తెలిస్తే- నీకు సెప్పేస్తే- అందుకనే- అందుకనే- దాన్ని పొడిసేసేను- అదొచ్చి- నీ మంచం కాడ-"

మళ్ళీ వెక్కిళ్ళు.

ఉక్కిరి బిక్కిరయ్యాడు.

అతను నిలబడలేదు. కూర్చోలేదు.

వరదరాజుకూ అదే స్థితి.

ఇంత పచ్చి నిజాన్ని వరదరాజు భరించలేదు.

అతనికి చాలా యిబ్బందిగా వుంది. ఇన్నేళ్ళ తరవాత ఇలా నిజం తెలుస్తుందని అత నూహించలేదు. పోలీసులు తన్ని ఎంతగా తోమేశారు? 'నువ్వే సంపేవురా-' అని ప్రతి నిమిషం అలా నమ్మించారు.

తాగిన మైకంలో తాను నిజంగా మర్డర్ చేసేసేనేమో అని భ్రమ పడేట్టు చేశారు.

ఏమో!- ఆ రాత్రి మైకంలో ఏం జరిగిందో జ్ఞాపకం ఏం వుంటుంది?

దేవతని తానెందుకు చంపుకోవాలి?

ఎంత మైకంలో మాత్రం ఎందుకు చంపుకుంటాడు?

నిజంగా తనకి చంపే అవసరం లేదు.

తాను చంపలేదు.

పోలీసుల బాధ పడలేక, తట్టుకోలేక, విధి లేక, తన తరపున పోలీసుల్ని మేపేవాళ్ళు లేక, వాళ్ళని కొనేవాళ్ల లేక, వాళ్ల నోరు మూయించడానికి తన దగ్గర డబ్బు లేక, ఎవరిని ఎలా ఎక్కడ నిలపాలో తనకి తెలీక, తాను లొంగిపోయాడు.

ఉన్నవాడు న్యాయాన్ని నాశనం చేశాడు.

తన బీదతనాన్ని ఆధారంగా తనని నేరస్తుణ్ణి చేశాడు. ఖూనీకోరును చేశాడు.

"ఎస్సైకి, హెడ్డుకి డబ్బులు గుప్పేను — అల్లంతా నీ మీద పడ్డారు నువ్వు— నువ్వే కూనీ సేసేవన్నారు — కేసు అడ్డం పడింది—"

ఇప్పుడు తన కెందుకిదంతా—

ఎందుకిలా జరిగింది?

మార్తమ్మను మర్డర్ చేసింది భగవంతరావు.

తనను హంతకుణ్ణి చేసింది భగవంతరావు.

తన బతుకు తప్పుదారి పట్టడానికి కారణం భగవంతరావు.

ఒక వ్యక్తి క్షణికావేశంలో చేసిన తప్పుడు పనివల్ల తాను అన్ని విధాలా భ్రష్టు పట్టిపోయాడు.

భగవంతరావు ఇంకా వాగుతూనే వున్నాడు.

ఇంకా కొంచెం విస్కీ మిగిలిన సీసా వరదరాజు చేతిలో వుంది. సీసా ఎత్తి ఒక్క గుక్కలో మిగిలిందంతా మింగేశాడు.

సీసా టీపాయ్ అంచున టప్పున పగిలింది.

పగిలిన సీసా వాడి కత్తి అయింది.

అది భగవంతరావు గుండెల్లో గుచ్చుకుని ఎరుపెక్కడానికి క్షణం పట్టలేదు.

అతని చావుకేక ఆ గదిలో ప్రతిధ్వనించి, గాలిలో కలిసి పోయింది.

వరద రాజు ఆలస్యం చేయలేదు.

అర్థరాత్రి అని కూడా ఆలోచించలేదు. ఆవేశంతో ఊగుతూ పోలీస్ స్టేషన్‌కు పరుగెత్తాడు.

స్టేషన్ నిద్రపోతోంది.

సెంట్రీ నిద్రపోతున్నాడు.

ఎస్సై ఇంటి తలుపు తట్టాడు వరదరాజు.

ఎస్సై నిద్ర పోతున్నాడు.

దబదబా బాదేడు.

కళ్లు నలుముకుంటూ తలుపు తీసింది — ఎస్సై

## ఏది నీ దిశ?

కొట్టుకొస్తున్న కొత్త సంవత్సరాన్ని
పిడికిట్లో బిగించి అడిగాను
'ఏది నీ దిశ' అని.
గత సంస్కృతుల గంధాలు
ముక్కుబంటిగా పులుముకున్న కాలం
ఉక్కిరి బిక్కిరయింది.
"నిజమే ఏ దిశకు నా నడక?"
ప్రశ్నించుకుంటున్న కాలం కాలర్‌ను పట్టి
కుదిపాను
ప్రశ్న విత్తుచిట్లక —
బదులు మొక్క మొలవక — తప్పదని.
వీలునామాలనూ
వీలున్నప్పుడు నామాలనూ పెట్టే
కాలం వాలకం గమనించిన వర్తమానం
ఉరిమింది మెరుపు గొంతుతో.
"బూతుల బురద నీళ్ళు చల్లుకుంటూ
జాతర చేసుకుంటున్నారా
ఆపండి ఇకనైనా
అంతటా పాకింది మీ కీర్తి ధార.
అమ్మ రొమ్మునే చీల్చే కృతఘ్నులు
ఎక్కడో లేరు ఓ భరత మాతృకా!
నక్కివున్నారు నీ ముంగిట్లో పెంచిన
మొక్కల పొత్తిళ్ళలో.
విరిగిపోతుందనుకున్న విషం
చొరబడుతున్నది నరనరాల్లో.
పత్రిక విప్పితే పడగ విప్పుతాయి
ప్రతి పుట కంటిన హత్యల మరకలు.
నత్తి నెత్తురు కూడా అరుస్తుంది
అరణ్యంలా
నడుస్తున్న చరిత్ర పోటుతో"
ఆఖర్న అడిగాను పిడికిలి విప్పి
"ఎనభైయేడూ! ఏది నీ దిశ" అని.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి


కొమ్మనాపల్లి గణపతిరావు
నవల
అగ్నిశ్వాస
త్వరలో ప్రారంభం

భార్య. కెవ్వుమంది.

లోపల్నుంచి పరుగెత్తుకొచ్చాడు — ఎస్సైకాదు — సి.ఐ. కనకరాజు.

"మార్తను సంపేనని నాకు జైలేసేరు. నానుమార్తని సంపలేదు. మార్తని సంపినోణ్ణి చంపేను. నిజంగా సంపేను. ఇప్పుడు నన్ను జైలుకి పంపించు బాబూ!" అని మొకరిల్లాడు వరదరాజు.

* * *

వరదరాజు జైలుకెళ్లే నాటికి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వుండే కనకరాజు సర్కిల్ అయ్యాడు.


చక్రం కింద ఆకుపైకెళ్తుంది.

కనకరాజు సర్కిలైనా, అతనేం మారలేదు!

అంకెలు పెద్దవయ్యాయి.

ఒళ్లు బాగా పెరిగింది.

సావిత్రి మాత్రం రెండు కళ్ళూ చాలనన్నంత




లావెక్కింది.

ఒక రోజేం జరిగిందంటే—

సీ అయ్ కనకరాజు పెళ్ళాం సినిమా కెళ్లింది.

ఆ రోజే రిలీజేమో అందరూ వచ్చారు.

ఒక తుంటరివాడు, "అత్తా! బావున్నావా?" అని వేళాకోళం ఆడేడు.

ఆవిడ ఉడికిపోయింది.

"ఎవత్తిరా నీ కత్త—" అనడిగింది.

పోనీ వాడైనా ఊరుకోవాలా? ఉహూ!

"అదేంటత్తా! — మరిసిపోయావా?" అనడిగేడు.

సూడా వున్న కనిస్టీపు మీద ఆవిడ విరుచుకు పడిపోయింది.

"ఆడెవడో వాళ్ల తెలీక పేల్తన్నాడు. అలా రాయిలా నిలబడిపోయేవేరా! నాలుగుతుకు— అప్పుడు కాని నేనెవరో ఆడికి తెల్దు—" అనడంతో కానిస్టేబిల్ ఆ కుర్రాడిని కాలరట్టుకుని ఫట్‌ఫట్ లాడించేసేడు.

ఆ గొడవ అంతటితో సద్దుమణగలేదు.

ఆ మర్నాడు కనకరాజు కో ఉత్తరం అందింది.

"వేవ్ వర్కర్స్ ప్రెసిడెంట్ ప్రసాద్‌ను కొట్టించిన నీ పెళ్లాం చరిత్ర మాకు తెలీదనుకున్నావా?" అంటూ కారు కూతలన్నీ ఆ ఉత్తరంలో పోగుచేసి, దండగుచ్చి మరీ పంపించారు.

కనకరాజుకేం చేయాలో తెలీలేదు.

"ఆడిని నరికి పోగులెట్టకపోతే నువ్వింటికే రావొద్దు—" అని సావిత్రి హుకుం జారీ చేసింది.

కనకరాజు ఇరుకున పడ్డాడు.

వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంటును ఏమన్నా చేస్తే—?"

పోనీ— ఏదో కథ చెబుదామంటే—" నువ్వు సెప్పే దంతా నాకు తెలుసు— ఆడి సంగతి సూడు—" అని కాళికలా సావిత్రి కళ్లెర్ర జేస్తూంటే—

మరో రోజున సావిత్రి మహిళా మండలి మీటింగ్ కెళ్లింది.

ప్రసాద్ మిత్రులంతా కాకుల్లా చుట్టేశారు. నానా అల్లరీ చేశారు. ఇలాగిలాగ కథ ముదిరి, వాళ్లిద్దరి గురించి అందరూ చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది.

"ఏదో సరదాకి అత్తా అంటే ఆవిడ కొంపేం మునిగింద"ని ప్రసాద్ అనుకుంటే—

"ఆడిని ఆరు నూరైనా జైలు కంపాల"ని సావిత్రి పట్టుబట్టేసింది.

ఇదంతా కనకరాజు ప్రాణం మీదికొచ్చేసరికి — ఎస్సై బసవయ్య ఒక చక్కని ప్లానిచ్చాడు.

ప్రసాద్ పాతికేళ్ల కుర్రాడు.

అనుభవం లేదు— ఆవేశం తప్ప.

నిదానించే గుణం లేదు— కుర్రాడు గనక.

అన్నిటి కంటె ముఖ్యం—

అతని వెనక చెప్పుకోదగ్గ లీడరెవ్వడూ లేదు.

అది చాలు కథ నడపడానికి.

"ఎస్సై కేకేసుకు రమ్మన్నారండి" అని ఇద్దరు కానిస్టేబిల్స్ వెళ్లి అతన్ని పిలుచుకొచ్చారు.

ప్రసాద దర్జాగా, పెళ్లి కొడుకులా వొచ్చాడు.

రెక్కలు విరిచి, సెల్‌లో పడేశారు.

అతనికి ట్రీట్‌మెంట్ మొదలైంది.

"ఎర్రెదవ—" అని నవ్వుకున్నాడు కనకరాజు.

"అనవసరంగా ప్రాణాల మీదికి తెచ్చుకున్నాడు— అత్తకి అసలు పిల్లల్లేరని తెలీదు అమాయకుడికి—" అనుకున్నాడు ఎస్సై.

"బాబో!— నా సంగతేం జేసేరు?" అని వరద రాజు రోజూ అడుగుతూంటే—" ఆగెహే— ఎదవగోలా నువ్వూను—" అని హెడ్డు విసుక్కోవడం మామూలై పోయింది.

తన స్థానంలోకి ప్రసాద్ చేరుకున్నాడని పాపం వరదరాజుకు తెలీలేదు.

అమాయకుడు — వరద రాజు.

తనకి మళ్లీ జైలు పడుతుందనుకున్నాడు.

మర్డర్ చేస్తే యావజ్జీవ శిక్ష పడుతుందని అతని నమ్మకం!

నల్లని వన్నీ కాకులు కావని అతనికి తెలీదు.

తప్పుచేసిన వాడికెప్పుడూ శిక్ష పడదని అతనికి తెలీదు.

ప్రసాద్ ట్రీట్‌మెంట్ ఇంకా పూర్తికాలేదు.

యావజ్జీవం అవార్డు అతనికి రెడీ చేసేశారు.

వరదరాజు విసుగెత్తిపోయాడు.

ఓరోజు కనకరాజుముందుపడి- - " నాసంగతేల్చే యండి"- - అని నిలదీశాడు.

"ఏయ్ టూనాట్‌ఫోర్! ఈడ్ని బయటికి గెంటెయ్— ఎదవ నూసెన్సు" అంటూ అరిసేడు సీ అయ్ కనకరాజు.

టూనాట్‌ఫోర్ వరదరాజు మెడబట్టి బయటికి గిరవాటేశాడు.

మర్డర్ చేసినవాడు, 'నాకు జైలేయండి బాబో!' అని కోరుకుంటూంటే, 'నీకా అర్హత లేదురా గాడిదా!" అని బయటికి గిరవాటేశాడు.

వరదరాజు నడి రోడ్డు మీద బోర్లాపడ్డాడు.

తన బాధ ఎవరికి చెప్పుకోవాలో అతనికి తెలీలేదు.

"సీ! యెదవ బతుకు—" అనుకున్నాడు వరదరాజు.

"మార్తని సంపేనని జైలేసేరు. మార్తని నాను సంపనందుకే జైలేసేరు. మార్తని సంపినోడిని సంపితే బయటికి ఇసిరేసేరు— నేనిప్పుడెలా బతకను?—" అనుకుంటూ వరదరాజు మెల్లగా పైకి లేచాడు.

అప్పటికి బాగా చీకటిపడింది.

చలిచలిగా వుంది.

చంద్రుడు మత్తుగా ఎక్కడో పడిపోయినట్టున్నాడు.

వరదరాజు వెనక ఎవరో వస్తున్నట్టనిపించింది.

ఎదురుగాదూసుకొస్తున్న లారీ లైటు ఎర్రగా కనిపించింది.

వరదరాజు పక్కకి పరుగెత్తి, డ్రైనేజి గోతిలో పడి పోయాడు.